నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 19 ఏప్రిల్ 2023

స్టేట్ బ్యాంక్ ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలి : కలెక్టర్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలెక్టరేట్ బ్రాంచ్ ద్వారా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు.పాత కలెక్టర్ కార్యాలయాన్ని సమీకృత జిల్లా అధికారుల కార్యాల భవనానికి మార్చిన తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయం సైతం ఇక్కడికి మారిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్. సీతారామారావు ,ఎల్ డిఎం కాల్వ భాస్కర్, ఎస్బిఐ ఎజిఎం శ్రవణ్ కుమార్ రెడ్డి, డీజీఎం ప్రశాంత్ కుమార్ బారియర్, మేనేజర్ సునీత, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇసుక ఫిల్టర్ల ధ్వంసం

నవతెలంగాణ- హన్వాద



మండల పరిధిలోని ఇబ్రహీం బాద్ గ్రామ శివారులో మంగళ వారం రెవెన్యూ అధికారులు ఇసుక ను ఫిల్టర్ చేసే హౌజులను ధ్వంసం చేశారు. అక్రమంగా మట్టిని తరలించి ఇసుకను ఫిల్టర్ చేసి అమ్ముతున్నారని సమాచారం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది అకస్మిక దాడి చేసి తొలగించారు.

ఉపాధి కార్మికులకు..

వసతులు కరువు

- మండే టెండలు ఉపాధి పనులు చేస్తున్న కూలీలు
- సమ్మర్ అలవెన్స్ కోత
- పాత పనులతో ఉపాధికి ఊతం
- గిట్టుబాటు కాని కూలి



నవ తెలంగాణ- పాన్‌గల్

పాన్గల్ మండలం 28 గ్రామపంచాయతీలున్నాయి. 1560 జాబ్ కార్డు ఉండగా కేవలం 5600 మంది మాత్రమే ఉపాధి కూలీలు పనిచేస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రస్తుతం రోజు 2100 మాత్రమే పనిచేస్తున్నారు. రోజువారీగా పనిచేసిన 150 రూపాయలు మించి కూలి రావడం లేదు. ప్రతి వారానికి కూలీ డబ్బులు ఇవ్వాల్సింది. కానీ ఇవ్వడంలేదని తెలిపారు. పని కల్పించాలని ఉన్నప్పటికీ అమలు చేయడం లేదు.సంవత్సరానికి 30 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారు. 50 శాతం ఉంది కూడా పని కల్పించడం లేదని విమర్శ ఉంది. బీజేపీ పాలనలో ఉపాధి చట్టాన్ని కుదించడానికి బీజేపీ ప్రయత్నం చేస్తుందని వామపక్ష నాయకులు విమర్శించారు. వామ పక్షాలు పోరాటం చేసి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ కుదించే ప్రయత్నం చేస్తుంది. మూడు నెలలు గడిచిన కూలి డబ్బులు రావడం లేదని ఉపాధి కార్మికులు తెలిపారు. ఎక్కడ చూసినా మౌలిక వసతులు అధికార పర్యవేక్షణ లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఉపాధి కూలీలు కోరారు.



150 రూపాయలు కూలి ఇస్తున్నారు

కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 30 రోజులు పని కల్పిస్తున్నారు. చేసిన పనికి డబ్బులు రావడం లేదు. ఎండలు పనిచేసిన కొలతలు ప్రకారం కూలీ ఇస్తున్నారు. కూలి రేటు పడడం లేదు. వచ్చే కూలీతో కుటుంబమును పోషించలేకపోతున్నాం.

గమ్మ ,ఉపాధి కూలీ తెల్ల రాళ్లపల్లి తండా

ప్రతికూలికి పని కల్పిస్తున్నాం

మౌలిక వసతులు కల్పించడం లేదు. ప్రభుత్వం నుండి ఆదేశాలు లేదు.ప్రభుత్వం లెక్క ప్రకారం కూలి చెల్లిస్తున్నాం.

కురుమయ్య ,పాన్గల్ మండలం ఉపాధి అధికారి

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పనులు వనపర్తి జిల్లా కొనసాగుతున్నాయి. మండే ఎండలు లెక్కచేయకుండా ఉపాధి కూలీలు పనిచేసిన 150 కూలి పడుతుందని పనిచేసే ప్రదేశంలో వసతులు కరువు ఉపాధి చట్టంలో పొందుపరిచిన అంశాలు ఏది ఒక్కటి కూడా అమలు చేయడం లేదు. ఉపాధి కూలీలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రతంగా ఉండడంతో అక్కడ టెంట్ కిట్టు బాక్స్ మంచినీటి అన్ని వస్తువులు కల్పించవలసిన అధికారులు ఇది ఎక్కడ అమలు చేయడం లేదని ఉపాధికార్మికులు విమర్శించారు.

ఉపాధి హామీ చట్టాన్ని అమలుచేయాలి



కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీచట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా విఫల మైంది. సంవత్సరానికి 30 రోజులు పని కూడా దొరకడం లేదు చేసిన కష్టానికి సరిగా డబ్బులు ఇవ్వడం లేదు.120 నుంచి 150 మాత్రమే కూలి ఇస్తున్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు కొలతలు లేకుండా రోజువారి కూలి 500 ఇవ్వాలి. జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పని కల్పించాలి. వారానికి ఒక రోజు చేసిన పనికి డబ్బులు చెల్లించాలి.

ఏం బాల్య నాయక్
వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు

ఆటో డ్రైవర్ కు నగదు ప్రోత్సాహకం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



పోయిన వస్తువులను గుర్తించడంలో ప్రతిభ కనబరిచిన జడ్చర్ల పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుని జిల్లా ఎస్పీ నగదుతో ప్రోత్సహకం అందించారు. మంగళ వారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కే. నరసింహ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ హాజీని పిలిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కే నరసింహ మాట్లాడుతూ ఈ నెల 16న న్యూస్ పేపర్ లో వచ్చిన కథనాన్ని చూసి స్పందించిన ఆయన ఈ నెల 15న రాత్రి 8 గంటల సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా బిజీనాపల్లి పనిచేస్తున్న పోలీస్ కాన్స్టేబుల్ ఏడుకొండలు మయూరి పార్క్ నుండి జడ్చర్ల లోని సిగ్నల్ గడ్డవరకు ఆటో దిగి కొంత సేపటికి తన బ్యాగ్ పోగొట్టుకున్నారని తెలిపారు. ఆయన జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, జడ్చర్ల పోలీస్ వారు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ షేక్ హాజీ ని పోలీస్ స్టేషన్లో గల సీసీ కెమెరాలు ఫుటేజ్ ను చూపించగా, 45 నిమిషాలలోఆటోని గుర్తించి బ్యాగులు తిరిగి కానిస్టేబుల్ కు అందజేసినందుకుగాను ఆయన ప్రతిభను అందించారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేష్,రమేష్ బాబు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవ తెలంగాణ- మిడ్జిల్



ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీ చెందిన యువకులు బీఆర్ ఎస్ పార్టీలోకి వస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ఈధులబాయ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని కాటోని గడ్డ తండా ఈదుల బాయి తాండ, దేశి నాయక్ తండకు చెందిన కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన 20 మంది యువకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువకులకు సూచించారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకోమలని తెలిపారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనులు ముఖ్యమంత్రి కేసీఆర్ తాండాలు గ్రామాలు అభివృద్ధి లక్ష్యంగా ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ చౌహాన్ మండలం ఎస్టీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్, మండల బిఆర్ఎస్ యువ నాయకులు నాను, నాయక్, దేవ్య నాయక్, పీకా నాయక్ ,దాత్రు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

నవ తెలంగాణ- మిడ్జిల్

మైనార్టీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్ని ఎరుగాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గౌస్ రబ్బానితో కలిసి రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. కొంతమంది నాయకులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చులు పెడుతూ రాజకీయాలు చేస్తున్నారని అలాంటి నాయకులకు ప్రజల బుద్ధి చెబుతారని తెలిపారు.పనిచేసే ప్రభుత్వానికి మైనార్టీలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజీవ్ రెడ్డి, ఉప తహసీల్దార్ గీతారెడ్డి, ఆర్ఐ రామాంజనేయులు, గ్రామల మాజిద్ కమిటీ నాయకులు, వాడియాల శ్రీనివాసులు,వార్డు మెంబర్ గోపాల్ ముదిరాజ్, ముస్లిం సోదరులు, యువకులు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌పార్టీ బలోపేతానికి కృషి చేయాలి :ఎంపీపీ

నవతెలంగాణ -మిడ్జిల్



యువకులందరూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. లంబడి హక్కుల పోరాట సమితి యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎంపీపీ సుదర్శన్‌ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ పవర్ మాట్లాడుతూ యువకులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కార్యక్రమంలో ఇదిలాబాయి తాండ గ్రామ సర్పంచ్ భాస్కర్ చౌవాన్ ,టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నాను నాయక్, దేవ్య నాయక్ ,పీకా నాయక్ ,బిఆర్ఎస్ యువ మిడ్జిల్ యువ నాయకులు జగన్ గౌడ్, సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

వనపర్తి : కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ అన్నారు. వనపర్తి పట్టణ కేంద్రంలో రెండో రోజు వెలుగు కార్యాలయం ఎదుట ఐకెపి వివో ఏలు చేపట్టిన సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. వారి సమ్మెకు మద్దతుగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఐకెపి వివో ఏలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె బాట పట్టారన్నారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి కోపుల మహేష్ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ కెపి, వి.ఓ,ఏలు కార్మికులు దేవేందర్, భారత్, చందు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా పోరుయాత్ర ప్రారంభం

నవ తెలంగాణ- జడ్చర్ల



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బి బాల కిషన్ అన్నారు. మంగళవారం జడ్చర్ల మున్సిపల్ ఇందిరానగర్ గాంధీ ట్రస్ట్ లో సీపీఐ పార్టీ జాతీయ పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ ప్రజా పోరు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు, సొంత ఇల్లు నిర్మాణం కోసమై ఐదు లక్షలు చెల్లించాలన్నారు. పేదలకు మెరుగైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.గాంధీ ట్రస్టులో గుడిసెలు వేసుకుని నివాసిస్తున్న పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ ప్రజా పోరుయాత్ర ఈనెల 14 నుంచి మే 15 వరకు కొనసాగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గం కార్యదర్శి భాగీ కృష్ణయ్య, సీపీఐ జిల్లా నాయకులు అల్వాల్ రెడ్డి, బాషా, మండల నాయకులు , మన్సూర్, కలీం,సురేష్, మాసయ్య నాగరాజు అలివేల లక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలను నాయకుల పరిశీలన

నవతెలంగాణ- హన్వాద

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని బీజేపీ నాయకులు మండిపడ్డారు.మంగళవారంపాఠశాలను సందర్శించారు.మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. దీనిపై తహసీల్దారు బక్క శ్రీనివాసులకు ఎస్ఐ రవి నాయక్ మధ్యన భోజన విషయాన్ని తెలియజేశారు. వారు పాఠశాల ను సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటయ్య బిజెపి జిల్లా కార్యదర్శి కొండ బుచ్చారెడ్డి, లింగం, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు

25న నిరుద్యోగ మిలియన్ మార్చ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈనెల 23న రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా ఈనెల 21న ఉమ్మడి పాలమూరులో నిర్వహించే మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని 25 నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మనోహర్ రెడ్డి తెలిపారు. రాసకోశ అధ్యక్షులు బండారి శాంతి కుమార్ తో కలిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 30 లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు పరీక్ష పత్రాలు లీకేజీ కావడం అంటే సిగ్గుచేటు అని విమర్శించారు.ఈ పత్రిక సమావేశంలో జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మచారి ,రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు ఎగ్గని నర్సింలు ,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా పార్టీ కార్యాలయ ఇన్చార్జి సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్డర్ కాపీ అందజేత

నవతెలంగాణ- హన్వాద



మండల పరిధిలోని యారోని పల్లి గ్రామానికి చెందిన వీఆర్ఏ బాలకృష్ణయ్య ఇటీవల మృతి చెందాడు. కారుణ్య నియామకం కింద ఆయన కుమారునికి ఆర్డర్ కాపీ మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సతీష్ కుమార్, రెవెన్యూ సిబ్బంది రామేశ్వరరావు వీఆర్ఏలు పాల్గొన్నారు

ఐకేపీ, వీవోలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలి



నవతెలంగాణ-మిడ్జిల్

ఐకెపి ఈఓ లను సెర్ప్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో రోజు వీవోల నిరవధిక సమ్మెకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ, ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది వివో లేనని అన్నారు కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతినెల ఇవ్వాలని 10 లక్షల రూపాయల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని సెర్పు నుండి ఐడి కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకుముందుకు ఐకెపి సీసీ యాదమ్మ, శ్రీనిధి మేనేజర్, గ్రామపంచాయతీ సంఘం నాయకులు యాదయ్య, వారికి. మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు వెంకటయ్య, వాణి, రాణి ,నవనీత ,అంజమ్మ ,రాణి, సఫియా బేగం ,వనిజ ,రూప ,గీత ,శివ లీల, దేవమణి ,మంజుల ,తదితరులు. పాల్గొన్నారు.

జడ్చర్ల :తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఐకేపీ వీఓఏ లు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. మంగళవారం కొనసాగిన దీక్షలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ .. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా రజక సంఘం జాతీయ నాయకులు నడిమింటి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలేజగన్ జయరాం భాస్కరాచారి లు హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో రమేష్ వాసియా బేగం, రమాదేవి, అలివేల, కల్పన భాగ్యలక్ష్మి ,సరిత, ఫాతిమా, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్ లెక్చరర్స్ ఎస్సీ జీవో సీఈఏలుగా ప్రమోట్ చేయాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రైవేట్ లెక్చరర్స్ ఎస్సీ జీవో సీఈఏలుగా ప్రమోట్ చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కరీంనగర్ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్పాట్ వాల్యుయేషన్ ఎగ్జామినర్స్ కి ఇస్తున్న రెమ్యూనరేషన్ , టీఎ,డీఏలు పెంచాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ముందు ఆందోళన నిర్వహించి క్యాంప్ ఆఫీసర్ , వెంకటేశ్వర్లుకి మెమొరాండం అందజేశారు. రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ లెక్చరర్స్ కూడా గవర్నమెంట్ లెక్చరర్స్‌తోపాటు సీనియారిటీ ప్రకారం డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా, చీఫ్ సూపరిండెంట్ లుగా, చీఫ్ఎగ్జామినర్స్‌గా కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్స్ లలో కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో ప్రైవేట్ విద్యాసంస్థలు వెలిగి పోవడానికి ప్రధాన కారణం టీచర్స్ లెక్చరర్స్ త్యాగ ఫలితమే అన్నది కనిపించని సత్యం. ప్రైవేట్ విద్యాసంస్థల ర్యాంక్ లకు, ప్రకటనలకు, అద్దాల మేడల పెరుగుదలకు, బ్రాంచ్ ల సంఖ్య ఎదుగుదలకు బేస్ గా నిలిచేది ప్రైవేట్ టీచరేనని కొనియాడారు. లక్షలమంది టీచర్స్ లెక్చరర్స్ వెల్ఫేర్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు.ఈ మెమొరాండం ఇచ్చిన వారిలో రాష్ట్ర కన్వీనర్ ఏ. విజయ్ కుమార్, నాయకులు గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ కార్యదర్శి నల్లవెల్లి భరత్, లెక్చరర్స్ కృష్ణయ్య, శ్రీకాంత్, విఘ్నేశ్వర్‌గౌడ్, శరవంద, భరత్, అంజనేయులు, పవన్ కుమార్, ఆనంద్, కురుమూర్తి, సురకర్మ శివకుమార్, సూర్య నారాయణ పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో అధికారులను సర్పంచ్ నిలదీత

నవతెలంగాణ - బాలానగర్.

సర్పంచులు పోటాపోటా పడి ముఖ్యమంత్రి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ తమ గ్రామం మా గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ ఎందుకు చేయలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు సుశీల అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు మోహన్ నాయక్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మీదేవి తహసిల్దార్ రామ్ భాయ్ హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని చుక్కంపేట గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య దాతల సహకారంతో గ్రామంలోసీసీ రోడ్లు అండర్రైనేజ్ ,మురికి కాల్వలు, శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణం. గ్రామానికి చెందిన వారికి పెళ్లిళ్ల కోసంఫంక్షన్ హాల్ పూజలు చేయడానికి ఒక మందిరాన్ని నిర్మించ లబ్ధిదారుల కోసం 24 డబల్ బెడ్ రూములు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మా గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా ఎందుకు చేయలేదని మండల అభివృద్ధి అధికారి లక్ష్మీదేవి పై ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో లక్ష్మీదేవి ఏ గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా మేము ఎంపిక చేయలేదని గ్రామ కార్యదర్శి జిల్లా అధికారులు వచ్చి గ్రామాన్ని పరిశీలించి ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేశారని తమ ఎలాంటి సమాచారం లేదని ఆమె వివరణ ఇచ్చారు. గ్రామాలకు ఏ అధికారి వచ్చారు .ఎలా సర్వే చేశారు నాకు వారి పేర్లతో సహా ఇవ్వాలని మొండికేశారు. డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జోక్యం చేసుకొని అది మన ఎంపికలో లేదని కేవలం జిల్లా అధికారులు సర్వే చేసి ఎంపిక చేసిన గ్రామాలనే ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తించి ప్రశంస పత్రాలను అందజేశారని ఆయన వివరణ ఇచ్చారు. ఏదైనా సమాచారం అత్యవసరం ఉంటే తమ దృష్టికి తెస్తే జిల్లా అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ సుశీల అన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి ఇతర శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.



కులవృత్తులను ప్రోత్సహిద్దాం



- వేసవి దప్పిక తీర్చుకోవడానికి మట్టికుండలే మేలు
- ఆరోగ్య సమస్యలు సైతం దరి చేరవు
- మట్టి కుండ నీరు తాగితే మధురానుభూతి

నవతెలంగాణ పెబ్బేరు

వేసవికాలం వచ్చిందంటే దప్పిక తీర్చుకోవడానికి చల్లదనం కోసం ప్రజలు ఆరాటపడుతుంటారు. ముఖ్యంగా మట్టి కుండ నీళ్లు తాగడానికి ఎక్కువ మంది ప్రజలు ప్రజలు ఆసక్తి చూపుతుంటారు. ఎందుకంటే మట్టి కుండ నీళ్లు చల్లదనంతో పాటు ఆరోగ్యానికి కూడా ఉపయోగ పడుతుంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఫ్రిజ్లో వాటర్ తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గొంతు పట్టుకోవడం దానివల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుంది. అదే మట్టి కుండ నీళ్ల అయితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు సైతం దరి చేరవు అందువల్లనే వేసవికాలంలో మట్టి కుండలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు ప్రజలు.

కులవృత్తులను ప్రోత్సహిద్దాం

వేసవికాలంలో ఎక్కువగా పేద కుటుంబాల్లో మట్టికుండల పైనే ఆధారపడుతుంటారు అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేది. కానీ ప్రస్తుతం ధనవంతులు వాడే ఫ్రిజ్ వాటర్ కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండడంతో ధనవంతులు సైతం మట్టికుండలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అలా చేయడం వల్ల కుండలు తయారు చేసే వారికి ఉపాధి కల్పించడం కులవృత్తులను ప్రోత్సహించినట్లు కూడా అవుతుంది. ఆరోగ్య సమస్యలు రాకుండా వేసవి దప్పిక తీర్చుకోవడానికి మట్టికుండలని వాడటం మంచిది.

మట్టి కుండ నీరుతో మధురానుభూతి

వేసవికాలం వచ్చిందంటే మట్టి కుండ నీరు తాగితే మధురానుభూతి కలుగుతుంది. కోవిడ్ మహమ్మారి వచ్చినప్పటినుండి ప్రజలు ఎక్కువమంది ఫ్రిడ్జ్ వాటర్ తాగడం తగ్గించి మట్టి కుండల నీటిని తాగటం అలవాటు చేసుకుంటున్నారు. దీనివల్ల ఆరోగ్యాలు బాగుండడమే కాక వృత్తిపై ఆధార పడ్డ వారికి ఉపాధి చూపినట్లు అవుతుంది.

మొబైల్ వ్యాపారి బాల్ శెట్టి

ప్రజలకు అందుబాటులో మట్టి కుండలు

వేసవికాలంలో ప్రజలు చల్లటి నీటితో దాహార్తి తీర్చుకునేందుకు మట్టికుండలను అందుబాటులో వచ్చాము. పేద ధనిక అనే తేడా లేకుండా ప్రజలు మట్టికుండలను వాడుతుండడం వల్ల వివిధ రకాల సైజుల్లో సరిపడా ధరకు కుండలను విక్రయిస్తున్నాం. .

కుమ్మరి నాగన్న ,వృత్తిదారుడు



ఐఐటీలో మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ

పెబ్బేరు : హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏప్రిల్ 16న జరిగిన ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి అభ్యాసోత్సవ్ లో పెబ్బేరు మాస్టర్ మైండ్స్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఈ రంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన వివిధ రకాల ఒలంపియాడ్ పరీక్షలు రామానుజన్ మాథ్స్ మహోత్సవ్, రా మన్ సైన్స్ మహోత్సవ్,ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్, బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లాంటి విభా గాలలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను లోక్‌సత్తా ప్రెసిడెంట్ జయప్రకాశ్ నారాయణ అభినందించి, మెమో ంటో లను అంద జేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఈ రంగారెడ్డి ని "డైనమిక్ డైరెక్టర్ "అవా ర్డుచే సన్మా నించారు.విద్యార్థులు సాధించిన ఈ రాష్ట్రస్థాయి ర్యాంకుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులుహర్షం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

పెట్రోల్ పంపుల్లో జాగ్రత్తలు పాటించాలి

ఆత్మకూరు : అగ్నిమాపక వారోత్స వాలను పురస్కరించుకొని ఆత్మకూరు, అమరచింత ప్రాంతాలలో మంగళవారం ఎల్పిజి గోదాంలు, పెట్రోల్ బంకులలో అగ్నికీలలు ప్రమాదాలు జరిగినప్పుడు సోడి యం బై కార్బోనేట్ అనే ద్రావణం ద్వారా ఎలా మంటల్ని ఆపేయాలి అనే విషయాలు తెలియ జేశారు. తగినంత నీరు, అగ్నిమాపక నిరోధక సాధనాలను సిద్ధంగా ఉంచుకో వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి (జమేదార్)సందీప్ రెడ్డి ,(ఫైర్ మాన్) నరసింహారెడ్డి, భానుచందర్ రెడ్డి, నాగరాజు(డ్రైవర్,)నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వరిధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ - వనపర్తి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2022-23 రబీ సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఐడీఓసీ లో రబి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అవగాహనా సదస్సు కోఆర్డినేషన్ మీటింగ్ అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశం జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్,కలెక్టర్ మాట్లాడుతూ యాసంగిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మిల్లులకు నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు మిల్లు యజ మానులకు ప్రభుత్వం అం డగా ఉంటుందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు తేమ శాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కృషి కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్ తేమ శాతం కొలిచే పరికరాలు తాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకో వాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర రైతులు వారి టోకెన్ల ప్రకారం వరిధన్యం తీసుకురావాలని, ఆధార్ కా ర్డును నమోదు చేయాలన్నారు. ఫ్. టి. ఓ. జనరేషన్ 48 గంటల లోపు జరగాలన్నారు. మనసుపెట్టి పని చేస్తేనే జిల్లా రైతులకు న్యాయం చేస్తామని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రేపటి నుంచి ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయా లన్నారు. 259 సెంటర్స్,జిల్లాలో నాలుగు లక్షల టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు. 40 లక్షల గన్నీ బ్యాగులు ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లు వారు రైతులకు సహకరించాలని కోరారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సమితి అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వరి ధాన్యం సేకరణ విజయవంతంగా సేకరించి మిల్లర్లకు అందజేశారని ఈసారి కూడా విజయవంతంగా వరి ధాన్యం



సేకరించాలని అన్నారు. వర్షం వస్తే తడవకుండా తాడ్పాల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో డి. యస్. ఓ.సుదర్శన్ , డి. యం. సివిల్ సప్లై కొండల్ రావు,డి ఆర్ డి ఏ నరసింహులు, వ్యవసాయాధికారి కో-ఆపరేటివ్ అధికారులు,మార్కెటింగ్ అధికారి స్వరాన్ సింగ్ ఎంపీపీ, జడ్పిటిసిలు, రైతు సమన్వయ సమితి, డిసిసిబి డైరెక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, సొసైటీ అధ్యక్షులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కొత్తకోట : మున్సిపాలిటీ కేంద్రంలో చేపడుతున్న మెయిన్ డ్రైనేజీ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యవంతంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు భావితరాలకు ఉపయోగకరంగా ఉండాలని సూచించారు.చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర అసౌకర్యాలను పరిశీలించారు. ప్రధాన కూడలీ నాలుగు రోడ్లల్లో పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రోడ్ కు ఇరువైపులా చేపడుతున్న సైడ్ లైటింగ్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



వీపనగండ్ల : మండలకేంద్రంలో గ్రామీణ ఉపాధి పథకం కింద చేపట్టిన పనులను ఏపీవో శేఖర్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు సమయపాలన పాటించి ప్రతి రోజు ఏడు గంటల నుంచి 11 గంటల వరకు పనిలో ఉండాలని కొలతల ప్రకారం పను లు చేపట్టాలని సూచించారు.పనులుకురాకున్న వారి పేర్లు మాస్టర్ లో నమో దు చేస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసు కుంటామని హెచ్చరి ంచారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రాజశేఖం యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ, మెట్లు, బాలరాజు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

వీపనగండ్ల : మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో మంగళవారం ఉపాధి కూలీలకు ప్రభుత్వం అందించిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఎం పీ ఓ, బద్రీనాథ్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉపాధి కూలీలు ఉదయం ఏడు గంటలకు పని దగ్గరికి చేరుకొని పనులు పూర్తి చేసి 11 గంటల లోపు ఇంటికి వెళ్లాలని సూచించారు. ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఒక లీటర్ నీటిలో కలుపుకొని తాగాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు తాగడం వల్ల శరీరంలో ఎనర్జీ పెరిగి వడ దెబ్బ తగల కుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, ఎఫ్ఏ బాలకృష్ణ ఆశా కార్యకర్తలు అనిత, పార్వతమ్మ , ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

వీపనగండ్ల : రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫాను మంగళవారం మైనార్టీ మసీద్ కమిటీ నిర్వాహకులు మండల కేంద్రంలో ముస్లింలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మసీద్ సదర్, ఎండీ గౌస్, ఇమామ్, ఎండీషరీఫ్, ఎండీ రజాక్, ఎండీ ఖాజా మైనుద్దీన్, ఎండీ సమీర్ ,ఎండీ రఫీ, ఎండీ మాసం పాల్గొన్నారు.

రంజాన్ కానుకలపై సమావేశం

ఆత్మకూర్ : రంజాన్ కానుకల పంపిణీ ,ఇఫ్తార్ విందుపై మైనార్టీ మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులతో తాహసీల్దార్ సింధుజ ఆధ్వర్యంలో స్థానిక తాహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో జంషీద్ ,ఇబ్రహీం , జియాహు రహిమాన్ ,రియాజ్ అలీ ,సిరాజ్ ,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి చిన్నారులు మృతి ..

నారాయణపేట టౌన్ : ముగ్గురు చిన్నారులు ఈతకు వెళ్లి చెరువులో మునిగి చనిపోయిన ఘటన నారాయణపేట మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వీరిని కాపాడబోయి తల్లి కూడా మృతి చెందింది. యాడల నరసప్ప తండ్రి లింగప్ప కుమారుడు వెంకటేష్ (8), సురేఖ భర్త రాములు వీరి కుమారుడు విజయ్ (8) వీరి అక్క కూతురు (11) బోయిన్పల్లి గ్రామ శివారులో ఉన్న పెద్ద చెరువు దగ్గరకు సురేఖ మేకలను కాయడానికి వెళ్లగా మీరు ఆమెతో వెంబడి తోడుగా వెళ్లారు కానీ అక్కడ ఆడుకుంటూ చెరువులో ఈతకు దిగడంతో ఈత రాకపోవడంతో చెరువులో మునిగి వీరు మృతి చెందారు. వీరిని కాపాడబోయి తల్లి కూడా చెరువులో మునిగి మృతి చెందింది. అక్కడే ఉన్న మమతా ఇదంతా చూస్తూ ఊరిలోకి పరిగెత్తుకుంటూ వచ్చి ఊరు ప్రజలకు తెలుపగా గ్రామస్తులు అక్కడికి వెళ్లే లోపు చెరువులో మునిగి మృతి చెందిందినట్లు తెలిపారు. చెరువులో నుంచి బయటకి తీయగా వీరంతా అప్పటికే చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. యడల నరసప్ప తండ్రి లింగప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేట ఎస్సై సురేష్ తెలిపారు.

ఆలయ భూముల వేలం

అలంపూర్ : జోగులాంబా బాల బ్రహ్మేశ్వర దేవస్థానం నందు మంగళవారం ఆలయ వ్యవసాయ భూములు కౌలుకు ఇచ్చుటకు బహిరంగ వేలం సహాయ కమీషనర్ జి. శ్రీనివాసరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. మొత్తం 22 సర్వే నంబర్లకు బహిరంగ వెలము నిర్వహించగా, 28 మంది పటాదారులు ఒక్కొక్కరూ. రూ. 50 వేలు డిపాజిట్ గా చెల్లించి, వేలం లో పాల్గొన్నారు. మొత్తం 22 సర్వే నంబర్లకు వేలం నిర్వహించగా 13 సర్వే నంబర్లు మాత్రమే కౌలుకు తీసుకున్నట్లు, ఈ 13 సర్వే నంబర్ల ద్వారా 12 లక్షల 43 వేల రూపాయల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. గత సంవత్సరం ఈ 13 సర్వే నంబర్ల ద్వారా రూ.10 లక్షల ఆదాయం రావడం జరిగిందని, ఈ ఏడాది 13 సర్వే నంబర్ల ద్వారా గత సంవత్సరం కంటే రూ. 2 లక్షల 43 వేల ఆదాయం అదనంగా వచ్చినట్లు తెలిపారు. ఈ వేలం లో మిగిలిన 11 సర్వే నెంబర్ల భూములకు ఈ నెల 24వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహణాధికారి తెలిపారు.

ఆటో డ్రైవర్ కి ఏడు రోజుల రిమాండ్

అలంపూర్ : మద్యం సేవించి అజాగ్రత్తగా ఆటో నడుపుతూ మహిళను ప్రమాదానికి గురిచేసిన సింగవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కురువ మద్దిలేటి కి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏడు రోజుల రిమాండ్ తో పాటు 2 వేల రూపాయల జరిమాన విధించినట్లు మంగళవారం ఎస్ఐ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కురువ మదిలేటి మద్యం సేవించి అజాగ్రత్తగా ఆటో నడుపుతూ అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల సమీపంలో ముందు వెళుతున్న ఆటోను ఢీకొట్టడంతో బస్వాపురం గ్రామానికి చెందిన మాధవి అనే మహిళతోపాటు మరో మహిళకు గాయాలు అయ్యాయని తెలిపారు. ఆటో డ్రైవర్ గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుర్చి రిమాండ్ చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన గ్యాస్ ట్యాంకర్.. ఇద్దరు మృతి

వనపర్తి రూరల్ : బైక్‌ను గ్యాస్ ట్యాంకర్ ఢీ కొట్టిన ఘటన వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం నిమిత్తం గోపాల్పేటకు చెందిన కురుమూర్తి తన భార్య రజిత నాగవరంకు వెళ్లారు. వనపర్తి నుంచి కొత్తకోటకు వెళుతున్నటువంటి గ్యాస్ ట్యాంకర్ వీరి వాహనాన్ని ఢీకొనడంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. కుమార్తె ధనుశ్రీకి స్వల్ప గాయాలయ్యాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆగ్రహించారు.

ఈద్గా నిర్మాణానికి భూమిపూజ

ఆత్మకూర్ : అమరచింత పట్టణంలోని ముస్లిం మైనార్టీలకు ఐదులక్షలతో చేపట్టనున్న ఈద్గా నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ పెద్దలు అయ్యోఖాన్, అల్తాఫ్ ,కలంపాషా, రఫీ, నజీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు

వనపర్తి : హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా బజార్/ రైస్ మిల్/ కొనుగోలు కేంద్రాల ఆల్ హమాలి సంఘంట సిఐటియు అనుబంధంఊ వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశము జిల్లా అధ్యక్షులు శాంతయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు పాల్గొని ప్రసంగించారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల వలె ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. 6000 పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న సివిల్ సప్లై, తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలకు నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 29న సంక్షేమ బోర్డు సాధనకై ఛలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం హమాలీలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు- కార్మికుల పై ప్రభావం- కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల గురించి వంగూరు రాములు గారు వివరించారు. వనపర్తి



జిల్లా బజార్/ రైస్ మిల్ కొనుగోలు/ కేంద్రాల హమాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కార్మికులు - రాజకీయాలు- మతోన్మాద ప్రభావం అనే అంశంపై క్లాస్ బోధించారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ల అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, బాలయ్య, రాములు,పెంటయ్య, ఎల్లయ్య,నాగన్న,రామస్వామి, శివ,శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐదో వార్డులో పారిశుద్ధ్య పనులు

ఆత్మకూరు : కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకూ.. మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ నగర్, హరిజనవాడ ఐదో వార్డు లలో పారిశుద్ధ పనులు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీలోని రోడ్లు, కాల్వలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, కమీషనర్ రమేష్, వార్డ్ కౌన్సిలర్ పోషన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వస్తుసామగ్రి దగ్ధం

ఆత్మకూరు : విద్యుదాఘాతంతో వస్తుసామగ్రీ దగ్ధమైన ఘటన ఆత్మకూరు పట్టణంలోని రామన్ పాడు రోడ్డులో ని ఇందిరానగర్ కాలనీలో రాఘవేంద్ర ఇంట్లో మంగళవారం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి ఇంటి దగ్గర ఉన్న అనూష తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఇంట్లో నుంచి పొగ బయటకు వస్తుండడాన్ని చూసి బయటినుంచి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే కరెంటు బోర్డు ,వైర్లలో మంటలు వచ్చి పక్కనే ఉన్న టీవీ ,బట్టలు, వంట సామాగ్రి మంటలతో అంటుకున్నాయని, అది చూసి బయటికి వచ్చి చుట్టుపక్కల వారికి తెలియజేసినప్పుడే వారు కరెంటు నిల్పుదల చేయగా అప్పుడు నీళ్లతో మంటలను ఆర్పినట్లు పేర్కొన్నారు .ఇట్టి సంఘటనలో దాదాపు 70వేల ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ఫిల్టర్ వాటర్ ఆటో ఢీకొని.. బాలిక మృతి

కొత్తకోట : మండలంలోని పాలెం గ్రామ సర్పంచ్‌కు సంబంధించిన ఫిల్టర్ ఆటో ఢీకొని ముచ్చర్ల లక్ష్మీకురుమూర్తి దంపతుల కుమార్తె వర్షిణి (3) మంగళవారం మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం .. కొత్తకోట మండలంలోని పాలెంసర్పంచ్ చాపల రాధా రామకృష్ణారెడ్డి ఎన్నికల వాగ్దానం మేరకు.. గ్రామంలో నీటి సరఫరా కోసం సొంతంగా ఆటో ఏర్పాటు చేశారు. నీటిని సరఫరా చేసే క్రమంలో రోడ్ పక్కన కాంపౌండ్ గోడకు అనుకొని బాలిక ఆడుకుంటుంది. దీన్ని గమనించకుండా డ్రైవర్ నిర్లక్ష్యంతో సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ అతివేగంగా ఆటోను వెనక్కి తీశాడు. అప్పటికి జనాలు అరుస్తున్న కూడా వినకుండా బాలికను వెనక నుండి ఢీకొనడంతో బాలిక అక్కడికక్కడే మృతి చెందింది. బాలిక మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై తల్లి ఫిర్యాదు మేరకు డ్రైవర్ హరికృష్ణ పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

కౌలురైతు ఆత్మహత్య

వీపనగండ్ల : కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్లాపూర్ పట్టణానికి చెందిన పిట్టల రమేష్ గోవర్ధనగిరి గ్రామానికి చెందిన యాటగిరి , హనుమంతు కూతురు బాలేశ్వరుని వివాహం చేసుకొని కొన్ని ఏళ్ల నుంచి గ్రామంలో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తూ ఉండేవాడని పేర్కొన్నారు. గ్రామంలో నలుగురు రైతుల మామిడి తోటలను కౌలుకు తీసు కుని మామిడి తోటలకు పెట్టుబడులు పెట్టి , మామిడి తోటల్లో ఆశించినంత పంట దిగుబడి రాలేదు. దీంతో క్రిమిసంహారక మందులకు సంబంధించి డబ్బులు కట్టాలని షాపు యజమాని అడగడంతో మనస్థాపానికి గురై మామిడి తోటలకు వాడే పురుగుల పురుగుల మందు తాగి చనిపోయి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పీ.రమేశ్ భార్య రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. రమేశ్‌కు ఇద్దరు కూతుర్లు ఒకరికి వివాహం జరిగిందని, మరో కూతురు చదువుకుంటున్నట్లు తెలిపారు. రమేశ్‌కు సెంటు భూమి లేదని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చెక్కుల పంపిణీ

ఆత్మకూరు : అమర్ చింత పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయం లో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ చాంద్ పాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, జెడ్పీటీసీ మార్క్ సరోజ, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మైనార్టీలకు ఇఫ్తార్ విందు

ఆత్మకూరు : అమరచింత పట్టణంలోని జమియా మసీదు వద్ద మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకుముందు ప్రభుత్వం మంజూరు చేసిన రంజాన్ తోఫా (వస్త్రాలను) పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు తాహసీల్దార్ చాంద్ పాషా, కమిషనర్ మహమ్మద్ ఖాజా, అల్తాఫ్, అయుబ్ ఖాన్, కలంపాష ,రఫీ ,నజీర్, స్థానిక ఎస్సై శివ శంకర్ నాయుడు ,సీఐ ఎస్ రత్నం, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కౌన్సిలర్లు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ అధ్యక్షుని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన బార్ కౌన్సిల్ అధ్యక్షున్ని మోహన్ కుమార్ యాదవ్ ను వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ తరపున మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు మాకు గర్వకారణంగా ఉందని మీ సేవలు ప్రజలకు చాలా అవసరమని బార్ కౌన్సిల్ లో ఎవరికి ఇబ్బందులు ఉన్న వారి సమస్యలపై దృష్టి సారించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచరవి నాగన్న పాకనాటి కృష్ణ గోపాల్ యాదవ్ నక్క రాములు నక్క మహేష్ బీచుపల్లి యాదవ్ ఫైర్ స్టేషన్ నరసింహ మహేష్ చిలక సత్యం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు



హమాలీల కూలిరేట్లు పెంచాలని వినతి

వనపర్తి : తెలంగాణలోని అన్ని రంగాల్లో పని చేసే హమాలీల కూలి రేట్లు పెంచాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు జిల్లాలోని బజార్/ రైస్ మిల్/ కొనుగోలు కేంద్రాల ఆల్ హమాలీ సంఘం సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్కు కొనుగోలు కేంద్రాల కూలి రేట్లు పెంచాలని, జిల్లా వ్యాప్తంగా ఒకే వేతనం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాం జనేయులు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో జిల్లా వ్యాప్తంగా 45 రూపాయలు వేతనాలు పెంచుతూ సర్క్యులర్ అందజేశారని, వనపర్తి జిల్లాలో కూడా అన్నికొనుగోలు కేంద్రాలో ఐకేపీ పిఏసిఎస్ కొనుగోలు కేంద్రాల్లో ఒకే వేతనం ఇచ్చే విధంగా సర్క్యులర్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ను కోరారు. తాడు మాములు పెంచాలని వనపర్తి జిల్లాలో కింటాలుకు రూ.32 రూపాయల నుంచి రూ.45 రూపాయల



మధ్య కూలి రేట్లు ఒక్కో గ్రామంలో ఒక్కో విధంగా ఇస్తున్నారని అందరికీ ఒకే వేతనం రూ. 45 రూపాయలు చెల్లించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో నీటి వసతి ,నీడ వసతి తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో రేపే చర్చిస్తానని తప్పక ఒప్పందం చేసేందుకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వనపర్తి జిల్లా ఆల్ హమాలీ సంఘము జిల్లా ఉపాధ్యక్షులు రాములు ఉన్నారు.

రెండో రోజుకు చేరిన వీవోఏల సమ్మె

- ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

కొత్తకోట : కొత్తకోట, మదనపురం వీవోఏలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటితో రెండోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీవోఎల సమస్యల పరిష్కారం కోరుతూ.. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వ పరంగా అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి రుణాలు తిరిగి సక్రమంగా లోను చెల్లించే విధంగా డ్వాక్రా మహిళా సంఘాలు నిర్వహి స్తున్న లావదేవీలు పుస్తక నిర్వహణ చేస్తున్న వీవోఏలకు మాత్రం వేతనాలు చెల్లించడంలో ప్రభుత్వం వెనుకడుగు వేస్తుందని రోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 8 ఏళ్లు దాటిన వీవోఎల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త కొత్త సర్వేలు చేయిస్తూ పని భారం పెంచిందని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే చట్టం ప్రకారంగా నెలకు రూ.26వేలు, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ ల సంఘం అధ్యక్షుడు నర్సింహా, అరుణ, శ్రీలత, శ్రీనివాసులు, రాధా అలివేల అరుణ స్వప్న శ్రీలత జయమ్మ సంధ్య పద్మ ముని కుమార్ జమ్మన్న నారాయణ మన్యం శ్రీను పాల్గొన్నారు.



కనీస వేతనం అమలు చేయాలి

ఆత్మకూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయం పక్కన గల ఐకేపీ కార్యాలయం ఎదుట మండల వీవో ఏలు మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ,ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని, లక్ష రూపాయల ఆరోగ్య బీమా, సాధారణ బీమా కల్పించాలని అన్నారు. సెర్ప్ నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ,గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, బాలస్వామి ,పద్మ, రాజేశ్వరి, పల్లవి, రవి ,శ్రీలత ,రాధిక, కురుమూర్తి ,ఇంద్రజ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

మండల టీఆర్ఎస్ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండల కేంద్రంలోని జామా మసీదులో మంగళవారం టిఆర్ఎస్ మండల యువ నాయకులు కేకే ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులతో పాటు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ స్థానిక ఎస్సై శంషొద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా సమాజంలో ఐక్యతను చాటుతాయి అన్నారు. అన్ని వర్గాలు ఐక్యతతో పండుగలను నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రజాక్ ఉప సర్పంచ్ ఇబ్రహీం జామా మసీద్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్ వహీద్ రఫీక్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనుల ఆకాంక్ష మేరకు సేవలందిస్తా

కందనూలు : గిరిజనుల ఆకాంక్ష మేరకు తాను సేవలందిస్తానని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించిన పి కమలాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నాగర్ కర్నూల్ కలెక్టరేట్లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డిటిడబ్ల్యుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అధికారులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ తనపై నమ్మకంతోనే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారిణిగా రాజేశ్వరి

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా వెనుకబడిన తరగతులు,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖల అధికారిణిగా డిఆర్డిఏ అదనపు పీడీ బి రాజేశ్వరి మంగళవారం మధ్యాహ్నం ఆయా సంక్షేమ శాఖల కార్యాలయాల చాంబర్లలో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆమె ఆయా సంక్షేమ శాఖల కార్యాలయాల సిబ్బందితో సమావేశం నిర్వహించి, నాగర్ కర్నూలు జిల్లాలో సంక్షేమ శాఖలలో అమలుపరుస్తున్న పథకాల అభివృద్ధి వివరాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల వివరాలు తదితర అంశాలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు.బీసీ సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి, బీసీ, మైనార్టీ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

కంటి వెలుగును గిరిజనులు ఉపయోగించుకోవాలి

బిజినేపల్లి : కంటి వెలుగు పథకాన్ని గిరిజనులు ఉపయోగించుకోవాలని చిన్న పిరుతాండ గిరిజన సర్పంచ్ మూడవత్ సాలెమ్మ అన్నారు. బిజినపల్లి మండల పరిధిలోని చిన్న పేరు తాండ గ్రామపంచాయతీ కార్యాల ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ సాలెమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, ఓడుగుల గుంట సర్పంచ్ చందు నాయక్, గిరిజన నాయకులు గోవింద్, కృష్ణ, గోపాల్ నాయక్, పులీయా నాయక్, చంద్ర నాయక్, బాల్య నాయక్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు హెలెన్, విజయలక్ష్మి, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ ఉచిత న్యాయ సలహ కేంద్రం ఏర్పాటు

కందనూలు : వ్యవసాయ న్యాయసలహా కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగకరం అని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు. మంగళవారం అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన " వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం" ప్రారంభోత్సవానికి ప్రత్యక్షంగా హాజరైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి రాజేష్ బాబు, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి సబితా,అచ్చంపేట కోర్టు న్యామూర్తి విజయ్ కుమార్ తో కలిసి "వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం" రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...... సుప్రింకోర్టు,హైకోర్టు తెలంగాణా ఆదేశాల మేరకు రైతులకు వ్యవసాయ న్యాయసలహ కేంద్రాలను ఏర్పాటు చేసి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ద్వార రైతులు ఉచితంగ న్యాయం పొందాలని సూచించారు. కార్యక్రమంలో అచ్చంపేట కోర్టు న్యాముర్తి విజయ్ కుమార్ ,ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. రాజేష్ బాబు. సీనియర్ సివిల్ జడ్జి సబితా, అచ్చంపేట కోర్టు న్యామూర్తి విజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు,సర్పంచి శ్రీరాం నాయక్ ,ఎంపిటిసి శ్రీను , ఎస్సై పి.వీరబాబు ,భార ప్రెసిడెంట్ శ్రీధర్, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి ఏఓ టి.సందీప్ కుమార్, ఎఇఓసీతారం , న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలి

కందనూలు : టీఎస్పీఎస్సీ బోర్డు రద్దు చేయాలని బీఎస్ఎఫ్.బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా చందుబట్ల గ్రామం నుంచి మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ బయలు దేరారు.ఈ సందర్భంగా బీఎస్ఎఫ్.బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ మూడు లక్షల మంది నిరుద్యోగుల పేపర్ లీకేజ్ సమస్య పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా పేద విద్యార్థుల పట్ల ఈ రాష్ట్రప్రభుత్వం ఆలోచించి టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసును సిబిఐకి అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్పీ గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లగంటి పర్వతాలు, బీ ఎస్పీ గ్రామ కార్యదర్శి నడిమింటి వెంకటేష్, బీ ఎస్పీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బాల నాగయ్య, సహాయ కార్యదర్శి బాలయ్య డీఎస్పీ గ్రామ కమిటీ సలహాదారుడు వేణు కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

'కల్వకుర్తికి సాగునీరు కసిరెడ్డి పుణ్యమే..!'

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గానికి కే ఎల్ ఐ ద్వారా సాగునీరు అందించిన ఘనత ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కే దక్కుతుందని వెల్దండ సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామ సమీపంలో కల్వకుర్తి అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల కోసం పరితపించే కసిరెడ్డి నారాయణరెడ్డి కి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వాలని ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. నారాయణరెడ్డి కి టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. 216, 17 సమయంలో నారాయణరెడ్డి ఎమ్మెల్సీ గా ఉండి కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువ పనులు పూర్తి చేయడానికి సొంత డబ్బులు ఖర్చు చేశాడని గుర్తు చేశారు. పలుమార్లు ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్ రావు రప్పించి పనులను వేగవంతం చేయించాడని తెలిపారు.

ఇంటింటికీ టీడీపీ

కోడేరు : కోడేరు మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పగి డాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళ వారం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో కోడేరు మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ, ఉడుత రామస్వామి యాదవ్, పానగల్ మండలఅధ్యక్షుడు గోపాలకృష్ణ నాయుడు, పెద్దకొత్తపల్లిమండల ఫుల్ దండి మైబుస్, లక్ష్మయ్య, పార్టీకార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీకి సమ్మె నోటీస్

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్యదర్శులకు నాలుగు సంవత్సరాల గడువు తో పాటు ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడంతో ఈనెల 28 నుండి సమ్మె బాట పడుతున్నట్లు ఎంపీపీ రాధజంగయ్యకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల వరకు రెగ్యులర్ చేస్తానని.. మళ్లీ 2022లో మరో సంవత్సరం పొడిగించి .. నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ హామీలు నెరవేర్చకపోవడంతో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ పిలుపుమేరకు ఈనెల 28 నుండి సమ్మె బాట పడుతున్నట్లు వారు వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, కో ఆప్షన్ నెంబర్ ఖలీమ్ పాషా, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, సాకేత్, రాజు, అరుణ, దివ్య సాయి రూప, వాణి, రాంచందర్, వివేక్, శ్రీను, శ్రీరామ్, తదితరులు ఉన్నారు.

లేబర్ కార్యాలయం ముట్టడి

కందానూలు : గత సంవత్సర క్రితం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లేబర్ అధికారి నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ లేబర్ కార్డులు అందడం లేదని దీనికి ప్రధాన కారణం లేబర్ అధికారి మాత్రమేనని ఆయన నిర్లక్ష్యం విడనాడాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాముడు డిమాండ్ చేశారు. మంగళవారం లేబర్ అధికారి వైఖరి నిరసిస్తూ లేబర్ కార్యాలయం ముట్టడి చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ కోశాధికారి అశోక్ యూనియన్ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ లక్ష్మీనారాయణ శ్రీనివాస్ మన్యం బాబు ఆంజనేయులు పాల్గొన్నారు.

భూసేకరణ సమస్యలు పరిష్కరించుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ -కందనూలు

అపరిష్కృతంగా ఉన్న భూసేకరణ సమస్యలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, ఇరిగేషన్ ఇంజనీర్లు, రోడ్లు భవనాలు, జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కల్వకుర్తి, పాలమూరు, రంగారెడ్డి, జాతీయ రహదారుల తదితర భూసేకరణ కు సంబంధించి ఏ ఏ విభాగంలో ఎలాంటి పెండింగ్ ఉన్నాయి అనే విషయాల పై ఒక్కో సమస్య వారిగా అరా తీశారు. 2004 లో చేపట్టిన కల్వకుర్తి ఎత్తిపోతలకు సంబంధించిన నర్సయపల్లి, పీఆర్ఎల్ఐ కి సంబంధించిన నార్లాపూర్, కల్వకుర్తి కొల్లాపూర్ జాతీయ రహదారి కి సంబంధించిన భూ సేకరణ సమస్యలు, కోర్టు కేసులో, అపరిష్కృతంగా ఉన్న కేసుల పై సమీక్ష నిర్వహించారు. భూసేకరణ కు



సంబంధించి ఏ సమస్య ఉన్నా రెవెన్యూ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్డీఓ పాండు నాయక్, ఆర్డీఓ నాగలక్ష్మి, ఇరిగేషన్ ఈ.ఈ లు జె. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రవీందర్, బి. పార్థసారథి, ఈ.ఈ ఆర్ అండ్ బి భాస్కర్, ఈ.ఈ జాతీయ రహదారులు బి. అశోక్ కుమార్, డిఈ.లు తదితరులు పాల్గొన్నారు.

నిఖిత హత్య పై ఎమ్మెల్యే బాలరాజు పొంతనలేని సమాధానం సరికాదు

నవతెలంగాలంగాణ - అచ్చంపేట

మన్ననూరు గురుకుల పాఠశాలలో హత్యకు గురి అయిన విద్యార్థి నిఖిత మృతి పై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పొంతనలేని సమాధానం సరికాదని నిఖిత న్యాయ జేఏసి నాయ కులు సతీష్ మాదిగ సవట కాసిం మాదిగ, రంగ నాయకుమంగ్యానాయక్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని గెస్ట్ హౌస్ లో అఖిలపక్ష నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ ..రాజకీయ స్వార్థం కోసం



నిఖిత హత్య నిందితులను ఎమ్మెల్యే కాపాడు తున్నారని అన్నారు.నిజంగా నిఖిత హత్య కేసులో ఎమ్మెల్యే పాత్ర లేకపోతే...! క్రింది ప్రశ్నలకు 24 గంటల్లో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు సత్యనారాయణ, ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సౌట, మాలమహానాడు రాష్ట్ర నాయకులు శ్రీశైలం, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్, జై భారత్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీశ్వర్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్,స్వేరోస్ నాయకులు అశోక్, వైఎస్సార్సీపీ చంద్రశేఖర్,జనసేన నాయకులు ప్రవీణ్, టీపీఎఫ్ నాయకులు అంబయ్య,ఎమ్మార్పియిస్ నాయకులు రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్, బీజేవైఎమ్ నాయకులు శివచంద్ర, అంజి పాల్గొన్నారు.

అసమర్ధులకు పార్టీ టికెట్ ఇస్తే ఓటమి తప్పదు : చిత్తరంజన్ దాస్



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో అసమర్థులకు బిఆర్ఎస్ టికెట్ ఇస్తే ఓటమి తప్పదని మాజీ మంత్రి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిత్తరంజన్ దాస్ అన్నారు. మండల పరిధిలోని ఎల్లికట్ట గ్రామంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఉండి నియోజకవర్గానికి ఏమి చేశాడో చెప్పాలని జైపాల్ యాదవ్ ను ఉద్దేశించి ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు. నియోజక వర్గంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని అధికారులు ఇస్తాను సారంగా వివరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా చేసిన అభివృద్ధిని ప్రస్తుతం ఉన్న ప్రజా ప్రతినిధులు చేయడం లేదని విమర్శించారు. నారాయణరెడ్డి నిజాయితీగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని అలాంటి వ్యక్తులకు అధికార పార్టీ టికెట్ ఇస్తే నియోజకవర్గం మేలు జరుగుతుందని అన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం సందర్భంగా రైస్ మిల్లర్ల వద్ద లక్షణాలు వసూలు చేశారని ఇందులో నియోజవర్గానికి చెందిన ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు.

-పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటా. ఎమ్మెల్సీ

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఏ



నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయం ప్రకారం నడుచుకుంటానని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చిత్తరంజన్ దాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిత విజయ్, మాజీ సర్పంచులు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, పలువురు ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ప్రతిఘటితం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు కెవిపిఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బైకు ర్యాలీ నిర్వహిస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం బైక్ ర్యాలీ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామ్ లాల్‌కి వినతి పత్రం జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ప్రతినిధి బృందం అందజేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ కొల్లాపూర్ కోడేరు పెద్దకొత్తపల్లి లింగాల బల్మూర్ అచ్చంపేట ఉప్పునుంతల వంగూర్ చారగొండ వెల్దండ ఉరవకొండ కల్వకుర్తి తెలకపల్లి తాడూరు తిమ్మాజిపేట బిజినపల్లి నాగర్ కర్నూల్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జాతర బైక్ యాత్ర సాగిందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, బంతిని రాజు బోల్లే జగన్ కురువేటి వెంకటయ్య శంకర్ కేతపల్లి సత్యనారాయణ. బంగారయ్య మహేష్ చింత శివకుమార్ రాజు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని కులాదోలాదాం

తెలకపల్లి : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్రంలోని మోదీ ప్రభుత్వని కులదోయాలని నాగర్ కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం. బాల్ నర్సింహా పిలుపునిచ్చారు. మంగళవారం తెలకపల్లి మండలంలో సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా "ఇంటింటికి సిపిఐ చైతన్య యాత్రలో పాల్గొని మాట్లాడారు. ఆలేరులో ప్రారంభమైన యాత్ర బొపల్లి, వట్టిపల్లి, పెద్దూరు, పెదపల్లి, గౌతంపల్లి, గడ్డంపల్లి, అనంతసాగర్, గట్టు రాయి పాకుల, బండపల్లి, చిన్నముదునూరు, కార్వంగా, తాళ్లపల్లి, నడ్డిగడ్డ తదితర గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా ప్రజా సంఘాల నాయకులు కేశవులు గౌడ్, వార్ల వెంకటయ్య వ్నేటపల్లి రవీందర్, సూర్య శంకర్ గౌడ్, బలమురళి, మధు గౌడ్ పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలివ్వాలి



వంగూరు : ఇందిరా క్రాంతి పథకంలో(ఐకెపి) వీఏ వోలుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంగూరుమండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలోవిఏవోలు చేపట్టినరాష్ట్ర వ్యాప్త నిర వధిక సమ్మెలో భాగంగాసమ్మెకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రభుత్వం స్పందించికనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు ,వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకులు బాలస్వామి, తెలంగాణ ఐకెపివీ ఏ ఓల సంఘం మండల అధ్యక్షులు బండపల్లి రామస్వామి, కార్యదర్శి జంగయ్య, లక్ష్మమ్మ, గంగమ్మ, ఏవోలు పాల్గొన్నారు.

కందనూలు: వీవోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని సిబిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నాగర్ కర్నూల్ మండల కేంద్రంలో ఐకెపి వివో ఏలు నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరంలోఆయన మాట్లాడుతూ వీవో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన 26 వేలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమతి, రామస్వామి, సుగుణ కృష్ణవేణి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : వీవోఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని సిబిటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలకపల్లి మండల కేంద్రంలో నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివో ఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన 26 వేలి వ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ సిబిటి జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ విజయ్ గౌడ్ వివో ఏలు సంఘం మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి కార్యదర్శి సుధా మల్లేష్ రామకృష్ణ కాజా జగదీష్ ఉమా అరుంధతి నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : వివో ఏ లను సేర్పు ఉద్యోగు లుగా గుర్తించాలని అంగన్వాడి జిల్లా నాయకురాలు డి చంద్రకళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రెండో రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్, వివో ఏల మండల అధ్యక్ష కార్యదర్శులు నాగలక్ష్మి ,సుధ, మల్లేష్ వివో ఏలు జగదీష్, ఉమా, అరుంధతి, నీలమ్మ, ఫర్హాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఐకెపి వివో ఏలు సిబిటియు ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్య కార్యాల యం ముందు ఐకెపి వివో ఏలు టెంట్ వేసుకొని సమ్మె చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ ఐకెపి వీవోలతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐకెపి పిఓఏల సంఘం మండల అధ్యక్షులు. వెంకట్ స్వామి, వెంకటేశ్వర్లు మురళి ఈశ్వరమ్మ, వసంత, బాలకృష్ణ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : ఐకెపి వీవోఏ లు 3900 రూపాయలతో ఎట్లా జీవిస్తారని సిబిటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. మంగళవారం ఐకెపి వివోఏలు సిబిటియు ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు సమ్మెచేశారు. ఈసందర్భంగాఈశ్వర్ మాట్లాడుతూ ఐకెపి వివో ఏలు 3900 వేతనంతో ఎట్లా జీవిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఐకెపివేల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి నరసింహ, మండల అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి మాధవి, కోశాధికారి చంద్రకళ, ఐకెపి వివేల సంఘం





తాలూకా ఉప కార్యదర్శి అలివేల, సభ్యులు అర్జునయ్య,రామ్‌బద్రి, సుశీల, గౌరమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఐకెపి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐకెపి ఉద్యోగులు పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. వారి సమ్మెకు ఆంజ నేయులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : వివోఏలు అడుగుతున్నవి గొంతెమ్మ కోరికలు కావాలి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గతం నుంచి వివోలు ప్రభుత్వాన్ని అనేక దఫాలగా ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని వెంటనే వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని సిబిటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనం ముందు వివోల చేస్తున్న సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివోఏల జిల్లా అధ్యక్షులుసాయి ప్రకాష్ ,అధ్యక్షులు వెంకటయ్య, వీవోఏల నాయకులు జగన్మోహన్, ప్రవీణ్, కాశన్న, శ్రీనివాసులు, రమేష్,, రాజు, అన్నపూర్ణ, సువర్ణ, సావిత్రి, సురేఖ, పార్వతి, గిరిజ, రజని, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: వీఓఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని బీజేపీ పార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళ వారం రెండో రోజు జిల్లా అధ్యక్షురాలు సుమలత ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు భాజపా నాయకులు హాజరై వారికి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు యశ్వంత్ జిల్లా నాయకులు యుగేందర్రావు వివోఏలు కళావతి జ్యోతి సలేహా యాదమ్మ,ఇందిరా, సువర్ణ,శీను,సుజాత రామచంద్రయ్య ,నాగమణి, నర్మద రేణుక ఉన్నారు.

ఫార్మసిస్టుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఫార్మసిస్టుల ఆత్మీయ సమ్మేళనం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ ఫార్మసిస్ట్ అసోసి యేషన్ అధ్యక్షులు రాగిరెడ్డి వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫార్మసిస్ట్ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఫార్మసిస్టులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా ఫార్మసిస్టుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా మల్లిపెద్ది సురేష్ కుమార్, కార్యదర్శిగా సోమ శ్రీనివాస్ ,కోశాధికారిగా ఎస్ భీమయ్య. సహాధ్యక్షులుగా కుమార చారి ఉపాధ్యక్షులుగా జీకే వెంకటేష్, బాలరాజు, రాజేష్, హనుమంతు ఆర్గనైజింగ్ సెక్రటరీగా అశోక్ రెడ్డి ఆర్గనైజింగ్ సెక్రెటరీ(మహిళా) అనిత సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, కవిత ,రవీందర్, సంతోష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా గోవర్ధన్, రాజశేఖర్, వినోద్, చంద్రమౌళి, కృష్ణకుమార్ భాగ్యలక్ష్మి సాయిరాం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు వీరారెడ్డి శాలువతో, పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



బల్మూరు : ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరి ంచాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శంకర్ నాయక్ అన్నారు. మండలం నర్సాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కూలి పని చేస్తున్న కూలి ప్రదేశానికి వెళ్లి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ పథకానికి 2022 - 23 బడ్జెట్ కంటే ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాల కేటాయించిన బడ్జెట్ లో నిధులు కోత విధిస్తూ కేటాయించడం దుర్మార్గమన్నారు.ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 పని దినాలు కల్పిస్తూ రోజుకు 600 రూపాయలు కూలి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పనిచేస్తున్న పని ప్రదేశంలో ఎండ తాకిడి తట్టుకోలేక కూలీలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సేద తీర్చుకునే దానికోసం టేంట్లు ఏర్పాటు చేయాలని తాగునీటి సౌకర్యం కల్పించాలని పని ప్రదేశంలో అనివార్యంగా గాయాలైన దెబ్బలు తగిలిన మెడికల్ కిట్లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామావత్ బాలు లక్ష్మణ్ శాంతి గోపాల్ స్వాముల హథిరాం ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి..

ఊర్కొండ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఊర్కొండ విద్యార్థులకు క్రికెట్ కిట్, వాలీబాల్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో.. విద్యార్థులే రేపటి నవసమాజ నిర్మాతలని, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని కోరారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని వాటి సాధనలో నిమగ్నం కావాలని సూచించారు. మంచి భవిష్యత్తు నిర్మాణం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, నాయకులు గోపి, అఖిలేష్, ప్రణీత్, వినయ్, తదితరులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎంపీపీ

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని.. అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం కల్పిస్తుందని ఎంపీపీ రాధ జంగయ్య అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని ముస్లింలకు రంజాన్ తోఫా సందర్భంగా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాధ జంగయ్య మాట్లాడుతూ.. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ.. అందరూ పవిత్ర రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు కలీం పాషా, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండల మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాజా, సర్పంచ్ రాజయ్య, మండల ప్రజాప్రతినిదులు, పార్టి నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

గండీడ్ : మద్యం మత్తులో పురుగుల మందు తాగి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై సైదయ్య కథనం ప్రకారం బంటు చిన్న కిష్టయ్య వయస్సు 50 సం.లు వృత్తిరీత్యా వీఆర్ఏ మద్యానికి బానిస తేదీ 15న మద్యం మత్తులో పురుగుల మందు తాగి అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం 108 లో జిల్లా ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మంగళవారం మరణించారు.కొడుకు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మృతురాలి కుటుంబాన్ని నాయకుల పరామర్శ

తాడూరు : తాడూరు మండల పరిధిలోని తుమ్మల సుగురు గ్రామానికి చెందిన బంగారమ్మ అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం వారి కుటుంబ సభ్యులను భర్త వెంకటయ్య ను ఓదార్చి అన్ని విధాలుగా మేము ఆదుకుంటామని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు తక్షణ ఖర్చుల కింద పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట రైతుబంధు మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మాశన్న , చింత సత్తి, పరశురాములు, ఉన్నారు.

'ఉపాధి కూలీలకు భద్రత కల్పించాలి'

పెద్దకొత్తపల్లి : జాతీయ ఉపాధి పథకంలో భాగంగా మండల కేంద్రంలో, దేవుని తిరుమలాపూర్ లో గ్రామంలో జరుగుతున్న జాతీయ ఉపాధి పథకం పనులను మంగళవారం జిల్లా సీఈవో జెడ్‌పిపి భాగ్యలక్ష్మి పరిశీలించారు. అనంతరం ఆమె ఉపాధి కూలీలతో ఉపాధి పనుల గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం వచ్చింది కావున ఎండలు కూడా తీవ్రంగా ఉన్నాయి కావున ఉపాధి పనులకు వచ్చే కూలీలు ఉదయం తొందరగా వచ్చి తమ పనులను పూర్తి చేసుకొని ఎండ తీవ్రత పెరగకముందే తమ వనులను పూర్తి చేసుకొని ఇంటికి వెళ్లాలని సూచించారు. ఇచ్చిన పనులను కూలీలు కొలతల ప్రకారం చేస్తే గిట్టుబాటు కూడా అవుతుందని కూలీలకు ఆమె వివరించారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం..

ఊరుకొండ : ఊర్కొండ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. సర్వసభ్య సమావేశానికి అధికారులు ఫుల్.. ప్రజా ప్రతినిధులు నిల్ అన్న చందంగా ముగ్గురు సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. సర్వసభ్య సమావేశంలో పలుమార్లు ప్రజాప్రతినిధులు సమస్యలపై మాట్లాడినప్పటికీ ఎలాంటి పరిష్కారం జరగలేదని.. సమస్యలు పరిష్కారం కానప్పుడు సర్వసభ్య సమావేశానికి ఎందుకు హాజరు కావాలని పలువురు సర్పంచులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఖాళీ కుర్చీలతో సర్వసభ్య సమావేశం వెలవెల బోయింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ రాధజంగయ్య మాట్లాడుతూ.. మండలములో అన్ని గ్రామపంచాయితీలలో ప్రభుత్వం క్రొత్తగా ప్రవేశపెట్టిన యువకులకు, విద్యార్థులకు ఉపయోగపడే విధముగా "రీడింగ్ రూములు" ఏర్పాటు చేయాలనీ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సూచించారు. రీడింగ్ రూముల ఏర్పాటుకు జిల్లా నుండి నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఆనంతరం సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సభకు తెలియపరిచారు. కార్యక్రమంలో ఎంపిటీసి సభ్యులు ఈశ్వరమ్మ ముత్యాలు, పోలె బంగారమ్మశంకర్, కో-ఆప్షన్ సభ్యులు ఖలీమ్ పాష, సర్పంచులు కొమ్ము రాజయ్య సుదర్శన్, శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన రెడ్డిసేవా సమితి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి. శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,భూమ్ పురం నరసింహారెడ్డి, సుధా కర్ రెడ్డి, అనంతరెడ్డి. జిల్లా యూత్ టీం సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, గద్వాల టౌన్ టీం సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరేష్ రెడ్డి,నరసింహారెడ్డి, మంజునాథరెడ్డి, ఉండవెల్లి సుధాకర్ రెడ్డి రాజోలి భీమేశ్వర్ రెడ్డి రామాపురం వెంకటేశ్వర రెడ్డి ప్రగటూరుగోవర్ధన్ రెడ్డి ఎర్ర వల్లి సరస్వతి స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి : ఎస్ఐ



నారాయణపేట టౌన్ : నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. కమ్యూనిటీ పోలీసింగ్ ఇన్‌చార్జ్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్లో పోలీసు అధికారులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ఇంచార్జ్ ఏఎస్ఐలు, పోలీస్ కానిస్టేబుల్స్ పట్టణా ంంంంంంంంలలో, గ్రామాలలోని ప్రజలకు కమ్యూనిటీ విభాగాలతో తదితరులకు సమాజంలో జరుగుతున్న పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాల వలన మోసపోయిన వారు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మూఢనమ్మకాలు బాల్య వివాహాలు ట్రాఫిక్ రూల్స్ దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీసీ కెమెరాలు ఉండటం వల్ల చాలా నేరాలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్లోని కమ్యూనిటీ పోలీసింగ్ ఇంచార్జ్ పోలీస్ అధికారులు, ఐటి కోరి టీం తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి విద్యార్థులకు శిక్షణ : కలెక్టర్

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని జవహర్ బాల కేంద్రంలో ఈ నెల 25వ తేదీ నుంచి విద్యార్థిని, విద్యార్థులకు వేసవికాలంను పురస్కరించుకొని గాత్రం, సితారా, నృత్యం, తబలా, చిత్రలేఖనం పై ఉచి తంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణలో చేరదలచినవారు రూ.50వేల రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు.శిక్షణ అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

గ్రామాల్లో బహుజన పల్లెబాట

ధరూర్ : బహుజన పల్లె బాటలో భాగంగా గద్వాల్ మండలం మదనపల్లి గ్రామంలో పర్యటించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు బలిగేరా రాజు, నియోజకవర్గం సెక్రటరీ చింతరేవుల ముని, బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బహుజనుల బతుకుల్లో వెలుగులు నింపడానికి డాక్టర్. ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ, అగ్రకుల పేద ప్రజల భవిష్యత్, సంక్షేమమే ధ్యేయంగా పర్యటిస్తున్నరన్నారు. నాటి నుంచి బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలు, పేద ప్రజల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వ్యక్తం చేస్తు బీ ఆర్ఎస్ నాయకులను ,ప్రభుత్వాన్ని ఎండగడుతూ, బహుజన రాజ్యాధికార యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ వస్తూన్నారన్నారు. ఏనుగు గుర్తుపై ఓటు వేసే విధంగా, బహుజనులను ఐక్యం చేస్తూ, రాబోయే రోజులలో బహుజనులుదే రాజ్యం అని జోష్యం చెప్పారు.

ఎంపీడీఓకు వినతి

ధరూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజేషన్ , సీనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28 నుంచి సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎంపీడీవోకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, కార్యదర్శి, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సమ్మెకు ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ లు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు.

3వ వార్డును పర్యటించిన చైర్మన్



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డును మున్సిపల్ చైర్మన్ వీఎస్.కేశవ్ ,బీఆర్ఎస్ నాయకులు నాగులు యాదవ్‌తో కలిసి పర్యటించి వార్డుల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు ట్రీపార్క్, విద్యుత్ తదితర సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వార్డులలో సీసీ రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు ట్రీపార్క్ విద్యుత్ తదితర సమస్యలను పరిష్క రించాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మీకు ఎలాంటి సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకొస్తే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భగీరథ వంశీ, మెంబర్ నర్సింహా, బీ.శంకర్ , నారాయణ, కృష్ణ సెల్ నర్సింహా దుబ్బన్న , సురేష్, గంగాధర్ రెడ్డి , అయ్యప్ప డిజిటల్ సిద్దు, మున్సిపల్ అధికారులు, డీఈఏ.ఈ వాటర్ లైన్మెన్ , యూత్ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని నడిగడ్డ ఇలవేల్పు దైవం జమ్ములమ్మ అమ్మవారిని, పరుశరామ స్వామిని 27వ వార్డ్ కౌన్సిలర్ దంపతులు మురళి,లక్ష్మి మంగళవారం జములమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం జములమ్మ ఆలయ కమిటి చైర్మన్ సతీష్ కుమార్ కౌన్సిలర్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర



మరికల్ : మండలంలోని జిన్నారం గ్రామంలో నిరుపేద దళితులకు మూడు ఎకరాల భూమి కేటాయించాలి, 10 లక్షల దళిత బంధు పథకం మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ పాదయాత్ర కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు టీ వెంకటేష్ మాట్లాడుతూ జిన్నారం గ్రామంలో నిరుపేద దళితులైన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో మూడెకరాల భూమి నీ కేటాయించాలన్నారు. అదేవిధంగా నిరుపేదలైన దళితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న దళిత బంధు పథకం కింద ప్రతి పేదవాడికి రూ, 10 లక్షల రూపాయలు కేటాయించాలన్నారు.బీడీ కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామంలో ఉన్న వృద్ధులకు పింఛన్ సౌకర్యం మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో పలు సమస్యలపై ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి పరిష్కరించాలని, లేనియెడల సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మాసన్న, అల్లావుద్దీన్ ,బాలప్ప, వెంకటేష్, లక్ష్మమ్మ ఆంజనేయులు, చిన్న బాలకృష్ణ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

దళారులకు విక్రయించి మోసపోవద్దు

- పీఏసీఎస్ చైర్మన్



నర్వ : వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని నర్వ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం నర్వ పీఏసీఎస్‌లో రైతులతో చర్చించారు. సొసైటీ పరిధిలో ఐదు కొను గోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే సంబం ధిత అధికారులకు నివేది కలను పంపించడం జరిగిందన్నారు. కలెక్టర్ కొను గోలు కేంద్రాల నిర్వహ కులు, వ్యవసాయ శాఖ లకు మీటింగ్ ఏర్పాటు చేయకపోవడంతో గన్నీ బ్యాగుల పంపిణీ విషయంలో ఆలస్యం కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు గన్నీ బ్యాగులు పంపిణీ చేసేవరకు ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవాలని సూచించారు.కలెక్టర్ రైతుల ఇబ్బందులని దృష్టిలో పెట్టుకొని వీలైనంత తొందరగా రైతులు పండించిన ధాన్యాన్ని కొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మద్దతుధర ప్రకారం ప్రతిగింజను సొసైటీద్వారా కొనుగోలు చేస్తామన్నారు.

అంగన్‌వాడీల సేవలు అభినందనీయం

- జెడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్యే , కలెక్టర్

నవతెలంగాణ - మక్తల్

సమాజంలో అంగన్వాడీల సేవలు అభినందనీయం, ఆమోఘమని జెడ్పీ చైర్పర్సన్ వనజమ్మ, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కలెక్టర్ కోయశ్రీహర్ష కొనియాడారు. సోమ వారం మక్తల్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో స్థానిక వటెం రవి ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో చాలా మందికి రక్తహీనత, అనారోగ్యం, అవసరమైన చురుకుదనం తెలివితేటలు వంటి రుగ్మతలతో బాధపడుతుంటారన్నారు. ఇదంతా ఒక కాల చక్రం మాదిరి తిరుగుతుందన్నారు.ఈ అనారోగ్య రుగ్మతలను అరికట్టడానికి అంగన్వాడీ కేంద్రంలో టీచర్లు సేవలు చేస్తున్నారన్నారు.గర్భిణీలకు గుడ్లు, పౌష్టికాహారం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, సమయానికి టీకాలు ఇప్పించడం ప్రసవం తర్వాత 6 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం, టీకాలు, ఆట పాటల ద్వారా విద్య నేర్పుతూ పాఠశాలకు వెళ్లి చదువుకోడానికి మనసికంగా పిల్లలను సిద్ధం చేస్తున్నా రన్నారు.ఆరోగ్య సమస్యలకు ముగింపు పలకడానికి అంగ న్వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవడం ఒక్కటే మార్గ మన్నారు. జిల్లాలో అంగన్వాడి టీచర్లు, ఆయాల సేవలను ప్రశంసి ంచారు.





సమాజాహితం కోసం ఇంత మంచి సేవ లు అందిస్తున్న అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేసే సద్వినియోగం చేసేందుకు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అంగన్వాడీ కేంద్రాలకు చైర్మన్ సర్పంచ్ అన్ని అన్నారు. సర్పంచులు బాధ్యత గా పనులు చేయాలన్నారు.నారాయణపేట జిల్లా కొత్తగా చివరగా ఏర్పడినప్పటికీ ప్రజాప్రతినిధుల కృషి, అధికారుల సహ కారం సమన్వయంతో రాష్ట్రంలో అన్ని రంగాల్లో మొదటి మూ డు స్థానాల్లో నిలుస్తున్నామని సగర్వంగా తెలియ జేసారు. ఇకనుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని వా ర్డులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందుంచేందుకు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి సేవలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జెడ్పీ నిధులతో సహాయం చేయడానికి సిద్ధం గా ఉన్నమన్నారు. ఈ అవకశాన్ని ప్రజా ప్రతినిధులు విని యోగించు కోవలన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అంది ంచిన కొత్త పల్లి అంగన్వాడీ టీచర్, విద్యా శాఖలో పని చే స్తున్న పద్మజా, సఖి కేంద్రం లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత, జిల్లా సంక్షేమ శాఖ ఉద్యోగిని భారతిలకు ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ముందుగా కార్యాలయ అవ రణంలో ఓ అదనపు భవనంలో శిశు అభిరుద్ది శాఖ అధి కారి కార్యాలన్ని రిబ్బేన్ కట్ చేసి పారంభించారు. భవనం లో మహిళలకు కుట్టు మిషన్ నైపుణ్య శిక్షణ నేర్పించుట కై కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం సమావేశ మందిరం లో అంగన్వాడీ టీచర్ లు గర్భిణీల కు, చిన్న పిల్లలకు అందించే వాటిని స్టాల్స్ లను అతిథులు సందర్శించారు.అనతతరం వికలాంగులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ పావని, చైర్మన్ అశోక్, జెడ్పీటీసీలు వెంకటయ్య,, అశోక్ గౌడ్, జ్యోతి , ఎంపీపీలు వనజమ్మ, ఎంపీడీఓలు, ఎంపీఓ లు, సర్పంచులు , సూపర్ వైజర్లు, పంచాయతీసెక్రటరీలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమంతంగా ఉండాలి

- షీ టీమ్ ఎస్ఐ సుధామాధురి



ఊట్కూర్/ధన్వాడ : అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై సుధా మాధురి అన్నారు. మంగళవారం ఊట్కూర్ మండలంలోని,పులిమామిడిలో, ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామంలోని జెడ్పీహెచ్.ఎస్‌లలో విద్యార్థులకు షీ టీం ఎస్సై ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, చదువుపై శ్రద్ధ, లీడర్షిప్ లక్షణాలు, సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, గోల్ సెంటింగ్, అత్యవసర సమయంలో డయల్ 100 వినియోగం, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల నుంచి రక్షణ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు వచ్చిపోయే సమయంలో అపరిచితుల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరిని నమ్మరాదని ఎవరూ ఎలాంటి తినుబండారాలు ఇచ్చిన తీసుకోరాదని సూచించారు. అపరిచిత వ్యక్తుల బైక్ పై లిఫ్ట్ ఇస్తే వెళ్లరాదని తెలిపారు. సెల్ ఫోన్‌తో అనవసరంగా కాలక్షేపం చేయరాదని పేర్కొన్నారు. విద్యార్థి దశలో సెల్ఫోన్ కి దూరంగా ఉండాలని సూచించారు. స్కూల్లో బస్టాండ్ లో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసిన ఉపాధ్యాయుకు లేదా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, షి టీమ్ సెల్ ఫోన్ నంబర్. 8712670398 కికాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే సమయాన్ని వృధా చేసుకోకుండా ఒక గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగానే చదువుపై శ్రద్ధ కనబరిచి బాగా చదువుకోవాలని విద్యార్థి దశ నుంచి లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని, తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలని సూచించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై ఇంట్లో, చుట్టుపక్కల మిత్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకుఅవగాహన కల్పించారు. కార్యక మంలో షీ టీమ్ మెంబర్స్ బాలరాజు, లయాక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వీవోఏలకు రూ.26 వేల వేతనం చెల్లించాలి : సీఐటీయూ





నారాయణపేటటౌన్ : వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం డిమాండ్ చేశారు. మంగళవారం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయికి చేరేందుకు సహకరిస్తున్న వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని అన్నారు. వీవోఏలా జిల్లా సంఘం అధ్యక్షులు ఎం. భీమేష్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీవో ఏలు సమ్మెలో ఉన్నారని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో ఉప తాహసీల్దార్ సీ. నారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీ ఓ ఏలా జిల్లా నాయకులు నాగయ్య, హనుమంతు, కృష్ణయ్య, కాశప్ప పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ధరూర్ : ఐకేపీ వీవో ఏ లను సెర్ప్ ఉద్యోగులు గా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి.సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి అన్నారు. ,ఐకేపీ వీవో ఏ ల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామీణ ప్రజలకు అపరిమిత సేవలను అందిస్తున్న ఐకేపీలను రెగ్యులర్ చేయకుండా శ్రమ దోపిడీకి గురి చేయడం సరికాదన్నారు.హక్కుల కోసం వివిధ సంఘాలు ఉద్యమిస్తే వారిని భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. హక్కుల కోసం ఉద్యమిస్తున్న ఐకేపీవీఓఏలతో వెంటనే చర్చలు ప్రారంభించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షుడు తిమ్మప్ప, కార్యదర్శి తులసి, రాదమ్మ, లక్ష్మణ్, కృష్ణవేణి, వెంకటరమయ్యా ,జావిద్, వెంకటేష్ , తిమ్మన్న , సోమేశ్, రేణుక, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పేర్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ఐకేపీవీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో జరుగుతున్నో సమ్మెలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో సమ్మె బాట పట్టారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేస్తామని ఏపీఎమ్ కి సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి దిగారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి, మండల ఉపాఅధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భీమేష్, కోశాధికారి భాగ్యలక్ష్మి, పావని, రూతమ్మ, సత్యనారాయణమ్మ, సరస్వతి, సుమిత్ర, తిమ్మప్ప,శివన్న తదితరులు పాల్గొన్నారు.

చిత్తనూర్ ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీనీ రద్దు చేయాలి



ధన్వాడ : చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో మంగళవారం ధర్నా నిర్వహి ంచారు. ఈ ధర్నాలో చిత్తనూరులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీ వల్ల గాలి, నీరు భూములు కలుషితమై ప్రజల ప్రాణాలకు, జంతు జీవజాలానికి ముప్పు ఏర్పడు తుందని దానిని వెంటనే రద్దు చే యాలని డిమాండ్ చేశారు. మండలంలోని చాలా గ్రామాలు కాలుష్యం బారిన పడుతా యన్నారు. ఆ కంపెనీ కోయిల్ సాగర్ నీళ్లను సగానికి సగం తానే వినియోగించుకోవడం వల్ల ప్రధానంగా ధన్వాడ మండలం రైతులకు సాగు, తాగునీ రందకుండా పోతుందన్నారు. ప్రజలు అర్థం చేసుకుని కేంద్ర, రాష్ట్ర పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించి చిత్తనూర్ ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నా కు పోరాట కమిటీ ప్రతి నిధులు జె.చక్రవర్తి, పీ.మురళి, రామచ ంద్రయ్యలు అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా డీ.చ ంద్రశేఖర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,యాదగిరి, జిల్లా కార్యదర్శి, ఎం.సుదర్శన్, పాలమూర్ అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్, బొరిగెల శ్రీను, నియోజకవర్గం, పాతపల్లి నర్సింలు, జిల్లా అధ్యక్షులు , తెలంగాణ ఎరకలి సంఘం, లక్ష్మయ్య, ఈరపాగ గోవింద్, రాష్ట్ర కమిటీ సభ్యులు, బండారి లక్ష్మయ్య పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలతో.. డీకే అరుణ



ధరూర్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేదలకు పని కల్పించాలనే సంకల్పంతో కేంద్రం ప్రభుత్వం 100 రోజుల పనిని కల్పిస్తూ ఉపాధి హామీ పని కూలీలకు చెల్లించే డబ్బులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల సమీపంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం చేస్తున్న కూలీలకు క్షేత్రస్థాయిలో అన్ని వసతులు గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కల్పిస్తున్నారా అంటూ కూలీలను అడిగి తెలుసుకున్నారు. చలువ పందిల్లు, మెడికల్ కిట్స్, టెంట్స్, నీటి సౌకర్యం లాంటివి కూడా పని జరిగే ప్రదేశాల్లోఫీల్డ్ అసిస్టెంట్ కల్పించాలని సూచించారు. లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకొనేలా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. ధరూర్ మండలం చెందిన మేరీ పుట్టు ముగఅయినా పింఛన్ ఇవ్వడం లేదని డీకే అరుణకు విన్నవించారు.

పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి : ఎంఈఓ

ఊట్కూర్ : పొరపాట్లకు తావులేకుండా ఎఫ్ఎల్ఎన్ అంత్య పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఈఓ వెంకటయ్య సూచించారు. మంగళవారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగే పరీక్షల నిర్వహణను ఆయన పరిశీలించారు. విద్యార్థుల ప్రతిస్పందనలు చూసి సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులతో చదివించారు. ఒక్కరోజే మూడు పరీక్షలు నిర్వహించి మూల్యాంకనం కూడా పూర్తి చేసి సంబంధించిన రిపోర్ట్ ను మండల వనరుల కేంద్రానికి సంబంధిత వెబ్సైట్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనుల తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి మోడల్ స్కూల్ గా అభివృధి చేసుకోవాలని వీలైనంత త్వరగా పాఠశాలను అన్ని హంగులతో ప్రారంభించు కోవడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ఊట్కూర్ లోని జీపీఎస్, యూపీఎస్ పాఠశాలను లక్ష్మ పల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు ఆయా గ్రామాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

బీటీ రోడ్డు ప్రారంభం

ధన్వాడ : పాతపల్లి నుంచి బిజ్వార్‌కు బీటీ రోడ్డు ప్రారంభించడంతో పాతపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డు నిర్మాణం కోసం ఎన్నోసార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాతపల్లి నుంచి ధన్వాడ రోడ్డు అస్తవస్థంగా మారిందని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరారు.

నర్సరీలో మొక్కలు పెంచాలి : డీఆర్‌డీఓ

ఊట్కూర్ : నర్సరీలో మొక్కలను పెంచాలని నర్సరీ నిర్వాహకులకు, అధికారులకు డీఆర్డీఓ గోపాల్‌నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని మొగ్దుంపూర్,ఊట్కూర్ , బిజ్వార్ గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించి జీవామృతం మొక్కలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బిజ్వార్‌లో ఇటీవల ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న బేకరీ, కారంపూడి మిషన్ , పిండి గిర్నీలను పరిశీలించారు. మంచిగా నిర్వహించుకుని లాభాలు పొందాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఐకేపీ ఏపీఎం నిర్మల, ఎన్ ఆర్ ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూర్ : మండలంలోని మాల్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ కృష్ణ ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందాడు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,రాజేష్,బీజేపీ సీనియర్ నాయకులు దరూర్ కిష్టప్ప, హన్మంత్ రాయ, రామకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

మరికల్ : తాహసీల్దార్ రామకోటి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మంగళవారం ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని మరికల్ మండలంలోని ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు.. దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.నాయబ్ తాహసీల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఆర్ఐ సుధాకర్ రెడ్డి ,శ్రీశైలం, కో ఆప్షన్ మెంబర్ ఎండీ మసీన్, వార్డ్ మెంబర్ ఖాజా, సయ్యద్, సత్తార్ ,ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు రూ.50 వేల అందజేత

నర్వ : రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ముస్లింలకు అందజేసే ఇఫ్తార్ విందుకు ప్రభుత్వం తరపున మంజూరైన రూ.50వేలను మంగళవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,మండల నాయకులు దండు అయ్యప్ప,తాహసీల్దార్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నర్వ తాహసీల్దార్ కార్యాలయంలో ముస్లిం మతపెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఇఫ్తార్ విందులో పాల్గొని పవిత్రమైన రంజాన్ పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో చిన్నయ్య, డీ. శంకర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.